


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 271 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 7 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




## ఛాలెంజ్ ఓటు

- ఓట్లు పలు రకాలు
- ఎన్నికల్లో రంగురంగుల కవర్లు
- ఎన్నికల్లో పలు రకాల ఓట్లు
- ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు విధానాలు
- ఓటరు ప్రతి సమస్యకు నిర్దేశించిన ప్రకారం పరిష్కారాలు

హైదరాబాద్

ఎన్నికల్లో పలు రకాల ఓట్లు ఉంటాయని ఇప్పటికీ చాలా మందికి తెలియదు. వీటిలో ముఖ్యమైనవి ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, నాట్ టు ఓటు వంటి విధానాలను ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టింది. ఓటరును పోలింగ్ ఏజెంట్ ఛాలెంజ్ చేసిన సమయంలో రూ.5 నగదును వారి వద్ద నుంచి తీసుకొని ఓటరు గుర్తింపును పోలింగ్ అధికారి పరిశీలించి నిర్ధారణ చేస్తారు. అధికారులు సంతృప్తి చెందితే, ఆ ఓటరును వెంటనే ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఒక ఓటరు ఓటును అంతకు ముందే వేరే ఎవరైనా వేసినట్లు సదరు ఓటరు నిర్ధారిస్తే పోలింగ్ అధికారులు తమకు ఇచ్చిన బ్యాలెట్ పేపర్లలో చివరి బ్యాలెట్ పేపరును సదరు ఓటరుకు - మిగతా3లో

# మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం
- 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి అప్పగించాం'
- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారు



హైదరాబాద్

లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల - మిగతా3లో



## మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

- మోదీ ప్రసంగంపై రాహుల్ సెటైర్
- ప్రధాని ప్రసంగంపై రాహుల్ వ్యంగ్య విమర్శ
- మకర్ ద్వార్ వద్ద ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నినాదాలు
- కీలక ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వలేదని జైరాం రమేశ్ ఆరోపణ



## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

- ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదు
- మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదు
- నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారు
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే



## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు

- ప్రశాంత్ కిశోర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసింది
- అసెంబ్లీ ఎన్నికల్లో నియామావళిని ఎన్‌డీఏ కూటమి ఉల్లంఘించిందని సుప్రీంకోర్టులో ప్రశాంత్ కిషోర్ పిటిషన్
- 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది

# స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం



- ఎమ్మెల్యేల కేసు.. స్పీకర్‌పై సుప్రీంకోర్టు సీరియస్
- మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని
- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం
- అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం..
- అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశం

ఢిల్లీ

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విషయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం ఇచ్చింది. బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నేడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ - మిగతా3లో




## విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

- రూ.1.50 కోట్ల పెనాల్టీ చెల్లించాల్సిందే!
- టీవీకే చీఫ్ పిటిషన్ కొట్టివేత
- ఆదాయపు పన్ను శాఖ ఆర్డర్ సమంజసమేనన్న న్యాయస్థానం
- 2015 నాటి సోదాల్లో బయటపడ్డ లెక్కలు
- రూ.15 కోట్ల ఆదాయాన్ని దాచారని అభియోగం

## దేవుడిపై ఒట్టేసి రైతులను మోసం చేసిన పాపాత్ముడు రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపింది
- మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపాం
- కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారు
- అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు



జిన్నారం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం - మిగతా3లో

# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి


రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు.

అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

**ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?**

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది. అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు.




"నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

**ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!**

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమేశ్ ఆరోపించారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.

**రూ.1.50 కోట్ల పెనాల్టీ**

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు



జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

**వాదనలు ఏంటి?**

విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

**న్యాయమూర్తి తీర్పు ఇదే**

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.

**విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి?**

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పిలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

# 'ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు'

జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఛాలెంజ్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. బిహార్ ఎన్నికల సమయంలో ఎన్‌డీఏ కూటమి మహిళలకు రూ.10 వేలు పంపిణీ చేసిందని, అది నియామావళిని ఉల్లంఘించడమే అంటూ ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారు' అని చురకలంటించింది. ఇప్పుడు ఈ న్యాయ వేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అంటూ ప్రశ్నించింది.

"అసెంబ్లీ ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారు. ఇప్పుడు ప్రజాదరణ పొందడానికి న్యాయ వేదికను ఉపయోగించుకుంటున్నారా? ఇంతవరకు వేచిచూడకుండా అప్పుడే ఎవరైనా ఆ పథకం గురించి మా దృష్టికి తీసుకువచ్చి ఉండాల్సింది. ఇప్పుడు వచ్చి ఎన్నికలను రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నారు. ఈ సమస్య కేవలం రాష్ట్రానికి సంబంధించినది కాబట్టి, మీరు హైకోర్టును సంప్రదించండి." అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మరోవైపు, ఎన్నికల ముందు ఉచితాల గురించి దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తున్నామని, మార్చిలో వాటిని విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

**ఎన్నికల్లో ఘోర ఓటమి పాలైన జన్‌సురాజ్ పార్టీ !**

గతేడాది నవంబర్‌లో బిహార్‌లో 243 స్థానాలకు గానూ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అందులో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 202 స్థానాలను గెలుచుకుని అధికారాన్ని



నిలబెట్టుకుంది. అయితే, ఆ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీ 238 స్థానాల్లో పోటీకి దిగి ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. అంతేకాదు, ఆ పార్టీ అభ్యర్థుల్లో చాలా మంది తమ డిపాజిట్లనూ కోల్పోయారు. ఈ నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ (జేఎస్‌పీ) ఎన్‌డీఏ కూటమి గెలుపును సవాల్ చేస్తూ బిహార్‌లో కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

అయితే, జన్‌సురాజ్ పార్టీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సీ.యు. సింగ్ తన వాదనలు వినిపించారు. ఎన్‌డీఏ కూటమి, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ప్రకటించిన పథకాన్ని 'ఎంసీసీ' అమల్లో ఉండగానే అందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిందని ఆయన ఆరోపించారు. అది ఓటర్లను ప్రభావితం చేయడానికి ఉద్దేశపూర్వక ప్రయత్నమని పిటిషన్‌లో పేర్కొన్నారు.

**అసలు ఈ పథకం లక్ష్యమేంటి?**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్‌డీఏ కూటమి వ్యూహాత్మకమైన అడుగులు వేసింది. రాష్ట్ర మహిళల అభ్యున్నతి కోసం 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున 75 లక్షలమంది మహిళల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేశారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో బిహార్ ఎన్‌డీయే ప్రభుత్వం రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని రూపొందించింది. ప్రతి కుటుంబంలోని ఓ మహిళకు జీవనోపాధిలో భాగంగా వారు ఎంచుకున్న రంగంలో ఆర్థికసహాయం అందిస్తామని తెలిపింది. వ్యవసాయం, పశుపోషణ, హస్తకళలు, టైలరింగు, నేత, చిన్నతరహా సంస్థల వంటి ఎంపిక చేసిన రంగాల్లో మహిళలకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పింది. ఇదిలా ఉండగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ పార్టీ 89 స్థానాలను దక్కించుకోగా, జేడీయూ 85, ఎల్‌జేపీ (ఆర్‌వీ) 19 స్థానాలను, హెచ్‌ఏఎం 5, ఆర్‌ఎల్‌ఎం 4 స్థానాలను దక్కించుకున్నాయి. ఉపముఖ్యమంత్రులు విజయ్ కుమార్ సిన్హా, సామ్రాట్ చౌధరీతో పాటు జానపద గాయనీ మైథిలీ ఠాకూర్, ప్రేమ్ కుమార్, శ్రేయసి సింగ్, బిజేంద్ర ప్రసాద్ యాదవ్ తదితర కీలక నేతలు విజయం సాధించారు. మరోవైపు, ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ మాత్రం కేవలం 35 సీట్లకే పరిమితమై ఘోర ఓటమిని చవిచూసింది.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైన్నా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని స్పందించలేదని ఖర్గే చెప్పారు. ఆయన కేవలం 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్లు అని ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆర్మీ మాజీ చీఫ్ నరవణె పుస్తకం విషయాన్ని ప్రస్తావించంగానే అధికార పక్షం మొత్తానికి నొప్పి కలిగిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు, ఒక కమాండో మృతి

మహారాష్ట్ర లోని గడ్చిరోలిలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. నిన్న (గురువారం) ఉదయం నుంచి భద్రతాబలగాలు, మావోయిస్టుల (మ్ఖిశీఅర్ం) మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఒక కమాండో కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో గురువారం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తోపాటు పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాధవి (38) తీవ్రంగా గాయపడటంతో అతడిని హెలికాప్టర్‌లో భమ్రాగడ్‌లోని ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో అధికారి కూడా గాయపడగా.. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## మీకు చేతకకాపోతే చెప్పండి స్పీకర్ కు సుప్రీం ఫైనల్ వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు చివరి అవకాశమిచ్చింది. ఈ అంశంపై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టమైన గడువు విధించింది. నిర్ణీత గడువులోగా నిర్ణయం ప్రకటించకపోతే కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని గత విచారణలో వ్యాఖ్యానించిన కోర్టు, ఈసారి మరింత కఠినంగా వ్యవహరించింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇప్పటికే విచారణ జరుపుతున్నారని కోర్టుకు తెలిపారు. ఒక ఎమ్మెల్యే పిటిషన్‌పై విచారణ పూర్తయిందని, మరో ఇద్దరిపై ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్ణయం తీసుకోవడానికి మరింత సమయం కావాలని ఆయన కోరారు. ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, తుది అవకాశంగా మూడు వారాల గడువు మంజూరు చేసింది. ఈ గడువు తర్వాత తదుపరి విచారణ జరుపుతామని పేర్కొంటూ, కేసును మూడు వారాలకు వాయిదా వేసింది.

## 10 తర్వాత ట్రేడ్ డీల్‌పై ఉమ్మడి ప్రకటన

**న్యూఢిల్లీ :** భారత్, అమెరికా మధ్య ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందం ప్రకటించిన తర్వాత, రెండు దేశాలు ఇప్పుడు ఒప్పందం పూర్తి వివరాలు వెల్లడికి సిద్ధమవుతున్నాయి. దీనిపై ఒక ఉమ్మడి ప్రకటన రెడీ చేస్తున్నాయి. ఈ ఉమ్మడి ప్రకటన రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందుగానే వస్తుంది. రెండు రోజుల తరువాత, అమెరికా ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేస్తుందని భావిస్తున్నారు, ఇది భారతీయ వస్తువులపై సుంకాలను 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తుంది. ఈ సమాచారాన్ని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్, వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అందించారు. ఈ వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన అదే హై-ప్రొఫైల్ వాణిజ్య ఒప్పందం ఇదేనని వివరించారు. ఈ ఒప్పందంపై దాదాపు ఒక సంవత్సరం నుంచి చర్చలు కొనసాగుతున్నాయి. మార్చి మధ్య నాటికి ఈ ఒప్పందం అధికారికంగా సంతకాలు జరగొచ్చని పియూష్ గోయల్ కూడా పేర్కొన్నారు. న్యూఢిల్లీలో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) అధికారులతో సంయుక్త విలేకరుల సమావేశం తర్వాత విలేకరులతో మాట్లాడుతూ పియూష్ గోయల్ మాట్లాడుతూ, "ఇద్దరు నాయకులు అంగీకరించినట్లుగా భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య మంచి చర్చలు జరుగుతున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) మొదటి దశ దాదాపు సిద్ధంగా ఉంది. రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా ముందుగానే, భారత్, యునైటెడ్ స్టేట్స్ మధ్య ఉమ్మడి ప్రకటన జారీ అవుతుందని, దాని ఆధారంగా, ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాము."ఈ ఉమ్మడి ప్రకటన తర్వాత, భారత్‌పై విధించిన 25 శాతం సుంకం, 25 శాతం జరిమానా సుంకాన్ని అమెరికా మొత్తం 50 శాతంగా 18 శాతానికి తగ్గించవచ్చని పియూష్ వివరించారు. ఇది తరువాత అధికారిక ముసాయిదా ఒప్పందానికి దారి తీస్తుంది, దీనిపై మార్చి మధ్యలో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య సంతకం చేస్తారని భావిస్తున్నారు.

కొత్త టారిఫ్ ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా అమలు

అమెరికా కార్యనిర్వాహక ఉత్తర్వు తర్వాత కొత్త 18 శాతం సుంకం అమల్లోకి వస్తుందని పియూష్ గోయల్ అన్నారు. ఉమ్మడి ప్రకటన జారీ అయిన రెండు రోజుల తర్వాత ఈ కార్యనిర్వాహక ఉత్తర్వు రావచ్చని ఆయన అన్నారు. "ఉమ్మడి ప్రకటన నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందే రావచ్చు. మేము ఈ మొత్తం ప్రక్రియను చాలా వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నాం" అని మంత్రి అన్నారు.

ఈ నిర్ణయం భారత్ ఎగుమతులకు తక్షణ ప్రయోజనం చేకూరుస్తుంది, దీని విలువ ౹30 బిలియన్లకు పైగా ఉంటుందని అంచనా. వీటిలో వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, తోలు ఉత్పత్తులు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఉన్నాయి. ఈ విషయం తెలిసిన వ్యక్తులు సుంకం తగ్గింపు ఈ రంగాల్లో అమెరికాకు అమ్మకాలను పెంచుతుందని చెప్పారు.

రాజేష్ అగర్వాల్ తదుపరి ప్రక్రియను వివరించారు.

వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ కూడా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి ప్రకటన అనేది ఒక సాధారణ ప్రక్రియ అని అన్నారు. "నాయకత్వ స్థాయిలో ఒప్పందం ఖరారైన తర్వాత, ఉమ్మడి ప్రకటన జారీ అవుతుంది. మంత్రి పియూష్ గోయల్ చెప్పినట్లుగా, అది రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల్లో లేదా అంతకంటే ముందుగానే రావచ్చు" అని ఆయన అన్నారు.

ఉమ్మడి ప్రకటన తర్వాత, దీనిని చట్టపరమైన ఒప్పందంగా మారుస్తామని, ఆ ఒప్పందం అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. దీనికి మార్చి మధ్యకాలం గడువు అని అగర్వాల్ పేర్కొన్నారు. భారత్‌లో సుంకాలు ఓఈఔ వ్యవస్థ కింద నియంత్రిస్తున్నందున, చట్టపరమైన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాతే భారత్ సుంకాల తగ్గింపు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. యునైటెడ్ స్టేట్స్‌లో, కార్యనిర్వాహక ఆదేశాల ద్వారా సుంకాలు విధిస్తున్నారు, కాబట్టి అక్కడ సుంకాలను తగ్గించే నిర్ణయం ముందుగానే ఉండవచ్చు.

# అభివృద్ధి అనేది మాటల్లో కాదు చేతల్లో చూపిస్తా





**రామాయంపేట అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతా..**
**మన సొమ్మును దోచుకొని పక్క జిల్లాలు అభివృద్ధి చెందాయి..**
**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..**

**రామయంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు మద్దతు పలికి గెలిపిస్తే అభివృద్ధి అనేది తక్కువ సమయంలోనే చేసి చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలోని పలు వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పట్టణ ప్రజలకు కనిపిస్తుందని దీన్ని గమనించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. తక్కువ సమయంలోనే ఇంత అభివృద్ధి చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రామయంపేటను అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పి సిద్దిపేట,గజ్వేల్,సిరిసిల్ల వంటి నియోజక వర్గాలని అప్పటి బిఆర్ఎస్ అభివృద్ధి చేసింది తప్ప రామాయంపేటకు వరగబెట్టింది ఏమీ లేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వ్యత్యాసం ఉండదని ఇచ్చిన మాట ప్రకారం రామాయంపేటను ఆదర్శంగా తీర్చిదిద్ది అభివృద్ధి అనేది ప్రజలకు చూపిస్తానని ఆయన అన్నారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా,చింతల రాధా భవాని, యాదగిరి కాంగ్రెస్ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామాయంపేట అభివృద్ధి చేసిందే బిఆర్ఎస్

**కొత్తగా ఎలాంటి పనులు జరగలేదు..**
**ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.**
**బీఆర్ఎస్ బ్రహ్మరథం పడుతున్నారు.**
**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి..**





**రామయంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే రామాయంపేట అభివృద్ధి జరిగిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేట ఐదవ వార్డులో పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుచరిత కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు కామే రెండేళ్లలో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప కొత్తగా ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఎన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పనులను సైతం పూర్తిచేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వచ్చి గతంలో బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో మంజూరైన పనులను చేస్తూ తానే చేశామని గొప్పలు చెప్పడం మానుకోవాలి అన్నారు. ప్రజలు మాకు కోరుకుంటున్నారని రామాయంపేటలో ఏ వార్డుకు వెళ్లిన బిఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు విఫలమై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఆర్ గ్యారంటీలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ఎంతో మంచి సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేద ప్రజలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

# పొల్యూషన్ రాజధానిగా హైదరాబాద్




**హైదరాబాద్ :** దేశరాజధాని ఢిల్లీ వాయు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది. అక్కడున్న ప్రజలు.. వాయు కాలుష్యం బారిన పడి ఆరోగ్యాన్ని పోగొట్టుకుంటున్నారు. వీవీఐపీలు ఢిల్లీ వదిలి శివారు ప్రాంతాలకు మకాం మార్చేస్తున్నారు. అదే బాటలో ముంబై, చండీగఢ్ నడుస్తున్నాయి. అయితే వీటి బాటలోనే సౌత్ లో కీలక కేపిటల్ హైదరాబాద్ తయారైంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కాలుష్యం ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ నిర్దేశిత ప్రమాణాలను దాటేసింది. భాగ్యనగరం వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుంటోంది. దేశ రాజధాని ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే గాలి నాణ్యత మెరుగ్గా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాల మెట్రో నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లోనే పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) వెల్లడించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్' సదస్సులో పీసీబీ విడుదల చేసిన గణాంకాలు నగరవాసులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం గాలిలో సూక్ష్మ ధూళికణాలు (ఖఓ-10) 40 మైక్రోగ్రాములు ఉండాలి. కానీ, హైదరాబాద్‌లో ఇది 82 నుంచి 88 ఎంజీల వరకు ఉంటోంది. అంటే ఉండాల్సిన దానికంటే రెట్టింపు కాలుష్యాన్ని మనం పీలుస్తున్నాం. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) పరిమితి 60 ఎంజీతో పోల్చినా, హైదరాబాద్‌లో 35 శాతం అధిక కాలుష్యం ఉన్నట్లు స్పష్టమైంది. గత ఏడాది పొడవునా నగరంలో ఒక్క రోజు కూడా 'స్వచ్ఛమైన గాలి' ఉన్నట్లు రికార్డు కాలేదు. గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) కేవలం 'మధ్యస్థం' లేదా 'సంతృప్తికరం' స్థాయిలకే పరిమితమైంది. ఈ ఏడాది జనవరిలో పీఎం-10 స్థాయి గరిష్ఠంగా 105 ఎంజీ వరకు వెళ్లడం నగర గాలిలో పెరుగుతున్న విషతుల్యతకు నిదర్శనం. నగరంలో వాహనాల రద్దీ పెరగడంతో ఏడు ప్రధాన ప్రాంతాలను 'కాలుష్య హాట్‌స్పాట్లు'గా అధికారులు గుర్తించారు. అవి ఖైరతాబాద్-కోఠి, జీడిమెట్ల, బీహెచ్ఈఎల్-అమీర్‌పేట, నాంపల్లి-చార్మినార్, మెహిదీపట్నం-హైటెక్‌సిటీ-కూకట్‌పల్లి, సికింద్రాబాద్-సైనిక్‌పురి, ఎల్‌బీనగర్-కోఠి. ఈ ప్రాంతాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని పీసీబీ స్పష్టం చేసిందివాయు కాలుష్యం పెరగడానికి కేవలం వాహనాలే కాకుండా, నగర శివార్లలో జరుగుతున్న నిర్మాణ పనులు, పరిశ్రమల ఉద్గారాలు కూడా ప్రధాన కారణమవుతున్నాయి. పీఎం-10 స్థాయి పెరగడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచకపోతే గాలి నాణ్యత మరింత పడిపోయే ప్రమాదం ఉంది.

## పొలిటికల్ హీట్ పెంచుతున్న పార్టీలు

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హీట్ నడుస్తోంది. అధికార, విపక్షాలు ప్రచార రంగంలో దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో జనసేన చీఫ్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఎంట్రీ ఇప్పుడు పొలిటికల్ హీట్‌ను పెంచుతుంది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్ధతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. దీంతో అన్న వస్తున్నారంటూ తెలంగాణ జనసేన నేతలు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో జనసేన అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. బీజేపీకి మద్దతు మద్దతే ఇటు పోటీపోటీనే అంటూ నిజామాబాద్, నల్లగొండ, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వాళ్ల గెలుపుకోసం కూడా పవన్ ప్రచారం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే పవన్ తెలంగాణ ఎంట్రీపై అప్పుడే నెక్ట్స్ లెవల్ రాజకీయం షురూ అయ్యింది. అధికార కాంగ్రెస్, జనసేన మధ్య మాటల యుద్ధం పొలిటికల్ కాక రేపుతోంది. తెలంగాణలో జనసేనకు అసలు చోటే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. గతంలో తెలంగాణ భాష, సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడిన పవన్ కల్యాణ్‌ను ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మే ప్రసక్తే లేదని ఘాటుగా రియాక్ట్ అయ్యారు. పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకుంటే సరిపోతుందంటూ విమర్శలు గుప్పించడం ఇప్పుడు రచ్చ లేపుతోంది. మహేష్‌కుమార్ గౌడ్ కామెంట్స్‌పై తెలంగాణ జనసేన నుంచి గట్టి కౌంటరే వచ్చింది.

## రాయికల్ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా 12జ్యోతిర్లింగాలు దర్శనం..



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మహాశివరాత్రి పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రమైన శివాలయంలో అయ్యప్ప గుడి దగ్గరఎక్కడ లేని విధంగా ఎక్కడి చూడని విధంగా ఒకే చోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం దేశంలోని 12జ్యోతిర్లింగాల దర్శనం మరియు స్పర్శదర్శనం,జలాభిషేకం మహాశివుని దర్శనం ఒకే చోట చేసుకోవడం ఎన్నో జన్మల పుణ్యం అని డాక్టర్ సంతోష్ అన్నారు. మహాశివరాత్రికి ఈ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుని మనజన్మ ధన్యం చేసుకుందాం రండి వచ్చి ఆ మహాశివుని కృపకు పాత్రులవుదాం అన్నారు.

## మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు.

**మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్**

నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. టీపీసీస అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

"నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నాం. 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారు. నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదు. మన వారిని గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో అభివృద్ధి. మహేశ్‌గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నాం" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

నిజామాబాద్‌కు ఏం తెచ్చారు

బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే తొలిసారి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రచారంలో కార్యకర్తలు మన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరీఫ్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు.

## స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల విచారణకు సమయం పొడిగించాలని స్పీకర్ తరఫున సంఘ్వీ కోర్టును కోరారు. ఒక ఎమ్మెల్యే అనర్హత పిటిషన్ విచారణ జరిగిందని, ఇంకో ఇద్దరు ఎమ్మెల్యేల విచారణ జరుగుతుందని అభిషేక్ సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం.. మరో మూడు వారాల సమయం ఇచ్చింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. అయితే, గత విచారణ సందర్భంగా.. అనర్హత అంశాన్ని తేల్చాలని ఇప్పటికే స్పీకర్‌కు చాలా సమయం ఇచ్చామని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అనర్హత పిటిషన్లపై విచారణ పూర్తిచేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని స్పీకర్‌ను ఆదేశించింది. అనంతరం విచారణను వాయిదా వేసింది.

## ఛాలెంజ్ ఓటు

-మొదటిపేజీ తరువాయి

అందజేస్తారు. ఆ బ్యాలెట్ పేపరును ప్రత్యేక కవర్‌లో పెట్టి పోలింగ్ అధికారి తన దగ్గరే ఉంచుకుంటారు. తాను ఓటు వేయను అని ఎవరైనా ఓటరు నిర్ధారించిన పక్షంలో అతన్ని పోలింగ్ అధికారి నిర్మోహమాటంగా వెనక్కి పంపించవచ్చు. ఏవైనా ఎన్నికలు నిర్వహించేటప్పుడు ప్రిసైడింగ్ అధికారులు ఎంతో కీలకం. పోలింగ్ సామగ్రి స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ సామగ్రి తిరిగి అప్పగింత వరకు తదితర పనుల్లో వీరి పాత్ర చాలా ఉంటుంది. పోలింగ్ విధుల్లో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు పలు రకాల ఫారాలు నింపి వాటిని నిర్దేశించిన రంగు కవర్లలో జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉంటుంది.

బ్రౌన్ కలర్ కవర్ : బ్యాలెట్ పేపరు ఎకౌంట్ ఫారం-23, పీవో డైరీ, పీవో డిక్లరేషన్, పేపర్ సీల్ అకౌంట్, విజిట్ షీట్.

గ్రీన్ కలర్ కవర్ : మార్కుడు కాపీ, వాడని బ్యాలెట్ పేపర్లు, సంతకం చేసి వాడని బ్యాలెట్ పేపర్లు, టెండర్ బ్యాలెట్ పేపర్, రహస్యతను పాటించనందున రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, ఇతర రద్దు చేసిన బ్యాలెట్ పేపర్లు, వాడిన బ్యాలెట్ పేపర్ల కౌంటర్ ఫైల్స్‌ను గ్రీన్ కలర్ కవర్లలో పెడతారు.

ఎల్లో కలర్ కవర్ : ఇతర మార్కుడు కాపీ, పోలింగ్ ఏజెంట్ అపాయింట్‌మెంట్ లెటర్ ఫారం-10, ఓటరు జాబితా ఫారం-21, ఓటరు ఏజ్ డిక్లరేషన్, రీవొకేషన్ ఆఫ్ పోలింగ్ ఏజెంట్ ఫారం-10ఏ, ఈడీసీ, ఛాలెంజ్ ఓటరు లిస్ట్ ఫారం-19, అంధ ఓటర్ల డిక్లరేషన్ ఫారం-20, ఛాలెంజ్ ఓటర్స్ రిసిప్ట్ బుక్, నగదు, ఉపయోగించని, పాడైన పేపర్ సీల్స్ పసుపు పచ్చని కవర్లో భద్రపరుస్తారు.

బ్లూ కలర్ కవర్ : మెటల్ సీల్, స్టాంప్ ప్యాడ్, పీవో హ్యాండ్ బుక్, ఇండలబుల్ ఇంక్, యారో క్రాస్ రబ్బర్ స్టాంప్, డిస్టింగ్ విస్టింగ్ మార్కు రబ్బర్ స్టాంప్.

వైట్ కలర్ కవర్ : మిగిలిన అన్ని వస్తువులను ఇందులో చేరుస్తారు.

ఓటర్ల జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు, పర్యవేక్షణ అధికారాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నాయి. సాధారణ ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలు, ఉపఎన్నికలను సీఈసీ నిర్వహిస్తుంది. అత్యున్నత రాజ్యాంగ పదవులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను సైతం నిర్వహిస్తుంది. లోక్‌సభ, రాజ్యసభ, విధానసభ, విధాన పరిషత్‌లకు కూడా ఎన్నికలు నిర్వహిస్తుంది. భారత ప్రజాప్రాతినిధ్య చట్టాల అమలుకు ఎంతో కృషి చేస్తుంది. రాజకీయ పార్టీల చిహ్నాల (గుర్తులు) వివాదాలు పరిష్కరించడంలో ఒకరకంగా అర్ధ న్యాయవ్యవస్థగా ఉంటుంది.

# ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**కామారెడ్డి కలెక్టరేట్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విధులలో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్), మున్సిపల్ కార్యాలయాలలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు.(కలెక్టరేట్)లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ నెల 7, 8 తేదీలలో ఆయా కార్యాలయాల పని వేళల్లో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఈ నెల 8న పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవచ్చుని కలెక్టర్ తెలిపారు.

**పిబి ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలు:**

కామారెడ్డి మున్సిపాలిటీ కార్యాలయం,బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం,బిచ్కుంద కొత్త భవనం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయం,ఎల్లారెడ్డి ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.3కోట్ల74 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శక్తిసాయినగర్ దత్తాత్రేయనగర్ గోకుల్ నగర్, సూర్యనగర్ కాలనీల్లో రూ.156 లక్షలతో సీసీ రోడ్డు, భవానినగర్ ఎస్వీనగర్,కెఎల్ రెడ్డినగర్,అన్నపూర్ణ కాలనీల్లో రూ.140 లక్షలతో సీసీ రోడ్డు బ్రహ్మపురి కాలనీ మల్లాపూర్ మల్లికార్జున్ నగర్ బాబానగర్ కాలనీల్లో రూ.78 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మల్లాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.మల్లాపూర్ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జిఎచ్ఎంసీ నాచారం సర్కిల్ డిఈ.ఉమామహేశ్వరి ఏఈ.సూరజ్ స్పందన,వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి రామారావు స్థానిక కాలనీ వాసులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చిలుక నగర్ మైనారిటీలు భారీ చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో చిలుకానగర్ డివిజన్ జాయిద్ నగర్,కళ్యాణ్ పూరి,బ్యాంక్ కాలనీ,అజ్మత్ నగర్,మరియు బీరప్పగడ్డ,మైనార్టీ మహిళలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు.చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి,పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు చిలుకానగర్ డివిజన్ మైనార్టీ మహిళలు ఉజ్మాజఫర్ జాఇన్బబేగం సబియా సుల్తానా సుమయ్యా గౌసియాబేగం రజియా ఆశ్ర ఫాతిమా,సైదా ఫాతిమా సైదా హుంరః,శిరిఖ నస్రీన్ ఫిర్దోస్ అకథేర్ ముంతాజ్ బేగంఅరఫాబేగం, రజియా సుల్తానా అరఫాఉన్నీసా నాజిమ రజియా, సిల్టున సహీన్ ఘోటస్య షానాజ్ నూరి ముస్కాన్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగంరెడ్డి,డివిజన్ అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి బాల్ రాజ్ ముదిరాజ్ బొట్టు రాజు సందీప్ మహేందర్ ముదిరాజ్ అమరేశ్వరి సుశీల మైనారిటీ నాయకులు ఫహీమ్,మంచాల రఘు శ్రీరాములు మొయినుద్దీన్, అమర్ సత్యం రాధాకృష్ణ శంకర్,జగదీష్,జంగయ్య, శ్రవణ్,టైలర్ శ్రీను బాలు కిరణ్,టైలర్ బాలరాజ్, రాములు,పల్లె రమేష్ రాము,శైలు వంశీ కృష్ణ,గీత, జ్యోతి షబానా తదితరులు చిలుకానగర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన హరిహర క్షేత్రం శ్రీచిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం కమిటీ



**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** ఉప్పల్ ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా క్లబ్ ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వడ్డేపల్లి కిషోర్,కమిటీ సభ్యులను ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్,ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్ సర్కిల్ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎంతైనా ఉందని సమాజంలో జరిగే అని విషయాలను ప్రజలకు తెలియజేస్తూ.. అభివృద్ధి మరియు సమస్యలను ఎత్తి చూపుతూ ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే భాధ్యతను వారు నిర్వహిస్తారని అన్నారు.చిల్కానగర్ శివాలయం పున్నరు నిర్మాణంలో కూడా పాత్రికేయు సోదరుల సహాయ సహకారాలు ఉండాలని ఆలయకమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, ఆలయకమిటీ సభ్యులు జెల్లీ మోహన్,గోనె అంజయ్య గోపాల్ రెడ్డి,కావాలి నర్సింహ్మా,మాస శేఖర్,పైడిపాల గౌరయ్య దండు అంజయ్య,పోలోజు శ్రీనివాస్ చారి,రుద్రరపు శంకర్, మాడుగుల శ్రీనివాస్ యాదవ్,కాసుల రామకృష్ణ,మల్లేష్ ముదిరాజ్, నాని ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న నెట్టు వినోద వెంకట్రావు..



**కామారెడ్డి,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** కామారెడ్డి 35వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెట్టు వినోద వెంకట్రావు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో అధికార పార్టీ ఉన్నది కాబట్టి గెలిపిస్తే 35వ వార్డుకు నిధులు తెప్పించి అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇస్తున్నారు.గత 25 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాను ఆపదలో ఉన్నవారిని తన వంతు సహకారం అందిస్తున్నానని ఆమె అన్నారు.35 వార్డు అభివృద్ధికి పాటుపడతానని భరోసా కల్పిస్తున్నారు. వార్డులో ఆఫీసు పెట్టి ప్రతిరోజు ప్రజల సమస్యలపై పరిష్కారం కోసం ఆఫీసులో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తీరుస్తానని ఆమె హామీ ఇచ్చారు.రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని ఆమె అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లకు స్లాబ్ పనులు ప్రారంభించిన మాజీ పిఎసిఎస్ చైర్మన్



**శివంపేట:ఫిబ్రవరి06(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు పెద్దపల్లి అంజయ్యకు మంజూరు కాగా నూతన ఇంటికి స్లాప్ వేయడం జరుగుతుంది.ఈ స్లాబ్ పనులు ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇల్లు రావడం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని,మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న పథకాలు నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

### రైతులు అందరూ యూరియా సద్వినియోగం చేసుకోవాలి..



**శివంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి గ్రామంలో రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక సహకార సెంటర్ లో గ్రామ సర్పంచ్ చింతల విజయవెంకట్రాంరెడ్డి యూరియా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరులకు వ్యవసాయానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను సకాలంలో సరఫరా చేస్తుందని,ఈ అవకాశాన్ని రైతు సోదరులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్ ముదిరాజ్,పిఎసిఎస్ సీఈవో గొల్ల మధుయాదవ్, గ్రామ ప్రజలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గ క్రీడల్లో ప్రథమ స్థానం సాధించిన నిజాంపేట



**నిజాంపేట, ఫిబ్రవరి6 (సూర్యరేఖ )** మెదక్ న్యూ హైస్కూల్‌లో జరుగుతున్న సీఎం కప్ నియోజకవర్గం స్థాయి క్రీడలలో నిజాంపేట మండల టీం ప్రథమ స్థానం సాధించింది.క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంఈఓ యాదగిరి,తో పాటు మండలంలోని సర్పంచులు క్రీడాకారులను అభినందించారు.ఈ క్రీడల్లో మండలాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలోని కాపులంతా ఏకం కావాలి

**రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్ గడ్డం రవికుమార్,ఎస్.వైకుంఠరావుల పిలుపు**

**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో కాపులంతా ఏకం కావాలని రాష్ట్ర కాపు సంఘం చీఫ్ అడ్వైజర్స్ గడ్డం రవికుమార్ ఎస్.వైకుంఠరావు లు పిలుపునిచ్చారు. రామంతపూర్,సాయికృష్ణనగర్ లోని కాపు కమ్యూనిటీ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నియోజకవర్గంలోని కాపులంతా ఏకం కావాలని సమస్యల సాధనకు పాటుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. కాపులకు ఏ సమస్య వచ్చినా తాము వెన్నంటూ ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని కాపులందరినీ సంఘటితంగా చేసేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు





చేయాలని నాయకులకు సూచించారు. నియోజకవర్గంలోని కాపులంతా తమ సత్తా చాటాలని కోరారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కాపులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు అడ్వైజర్స్ గడ్డం రవికుమార్, వైకుంఠ రావులను ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో కాపు నాయకులు డి.కామేశ్వరరావు ఎన్.వైకుంటరావు,వి.మిన్నారావు,వి.టి నాయుడు వి.ప్రతాప్ వి.వాసుదేవరావు,బి.దేవ ఎం.వాసు కె.లక్ష్మీనారాయణ బి.కాంతారావు, బి.విశ్వనాథం బి.బాలకృష్ణ,బి.వెంకట్ రావు బి.శ్రీనివాసరావు బి.తిరుపతిరావు,వి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం

**చిల్కానగర్ డివిజన్ లో రూ.7.9 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన వేసిన**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పోరేటర్ బన్నాల**
**6 కోట్ల నిధులతో చిల్కానగర్ ప్రధాన రహదారికి మహర్దశ..**
**ఎమ్మెల్యే బండారి...ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పోరేటర్ బన్నాల**





**ఉప్పల్,ఫిబ్రవరి 06(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్లోని చిల్కానగర్ ప్రధాన రహదారి,చిలుకానగర్ చౌరస్తా నుండి కావేరినగర్ కల్వర్టు వరకు సుమారు రూ.6 కోట్ల నిధులతో 1000 ఎం.ఎం.డయా పైప్ లైన్ తో నూతన ట్రంక్ లైన్ ఏర్పాటుకు ముఖ్యఅతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయం నుండి చిల్కానగర్ పెద్ద మస్జిద్ వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.54 లక్షలతో నిర్మిస్తున్న పనులకు,చిల్కానగర్ లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో రూ.54 లక్షలతో వివిధ గల్లీలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల ఆశీర్వాదంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు.చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో రూ.115 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజకవర్గంలోనే అత్యధికంగా చిలుకానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతాప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్లో సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగినారని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ. డివిజన్లోని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మేయర్ గద్వాల్ విజయలక్ష్మి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగామని ఐదు సంవత్సరాలలో చిలుకానగర్ డివిజన్ కి సుమారు రూ.115 కోట్లతో అభివృద్ధి చేశామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని అవి కూడా పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ సభ్యులు,వివిధ కాలనీల బస్తీల అధ్యక్ష,కార్యదర్శులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.గంగాధర్,జిల్లా విద్యాధికారి యాదయ్య,లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పి.ఓ.,1 ఎ.పి.ఓ.,3 ఓ.పి.ఓ.ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు చెన్నూరు మున్సిపాలిటీకి 36బృందాలు క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30బృందాలు మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయం,చెన్నూర్ లో మున్సిపల్ కార్యాలయం,లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయం క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయం మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని,8,9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు.సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకు వెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం



ఏర్పాటు చేయడం జరిగిందని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ,స్వీకరణ కేంద్రం ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ.క్లబ్ లో సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రం,ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో ఉపాధిహామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఉపాధిహామీ పనులను గ్రామస్తులు సద్వినియం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్ల రజిని తిరుపతి,ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన బిక్షపతి,బుడాల బాలచంద్రం,ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య అధికారుల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ నివారణ శిబిరం..



**నిజాంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మంగిళిపల్లి మంజుల రమేష్,జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య,ల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ నివారణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ...పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు.పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90శాతం ఆడదూడలు జన్మిస్తాయని,మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభం పడతారని,పుట్టిన లేగ దూడలకు 15రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ మణికుమార్ రామయంపేట పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ ఎల్ఎస్ఏ స్వప్న,జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ స్వర్ణలత,వార్డు సభ్యులు నరేష్ గంగాధర్ జంగం మల్లమ్మ గోపాల మిత్రులస్వామి బాబు,శ్రీకాంత్,ప్రసాద్,గ్రామ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..





**నిజాంపేట,ఫిబ్రవరి6(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శుక్రవారం శివాలయం 8వ వార్షికోత్సవంలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణ అనంతరం గ్రామస్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు.ఆ పరమేశ్వరుని కృపతో గ్రామస్తులంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నామని తెలిపారు.అనంతరం సాయంత్రకాల సమయంలో శావాతో స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రూ.28 లక్షలతో వరద నీటి కాలువ పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లో రూ.28లక్షల వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాలువ పైప్ లైన్ ఏర్పాటు పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత ఐదేళ్ల కాలంలో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు,బస్తీలలో కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజాసేవే తన ధ్యేయమని,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ అధ్యక్షుడు ముత్తినేని జగదీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొంపెల్లి ఉపేందర్, కోశాధికారి జి.సురేష్, ఆర్.శ్రీకాంత్ చారి,బీజేపీ నాయకులు సంకూరి కుమార స్వామి,పడిగం నాగేష్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రజావాణి సంస్థ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్..

**రూ18,600 నగదు,5మొబైల్ ఫోన్లు స్వాధీనం..**



**కొల్చారం,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం పరిధిలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు.ఈ దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ18.600 నగదు మరియు 5మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారు బోలా శేఖర్,కత శ్రీనివాస్,మస్కరి శ్రీశైలం,గుమ్మడి సురేష్,మ్యాకల యాదగిరి పోలీసులు గుర్తించారు.వారిని కొల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**కుటుంబ సమేతంగా వెంకటేశ్వరుని సేవలో ఎమ్మెల్యే**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** కలియుగ ప్రత్యక్ష దైవంగా పూజలు అందుకుంటున్న తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఎమ్మెల్యేకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని శ్రీవారిని కోరినట్లు ప్రకాష్ గౌడ్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని స్వామివారు ప్రసాదించాలని కోరుకున్నానని ఆయన వివరించారు.

## వెంకటాపూర్ కె గ్రామంలో ఎడ్లబండ్ల ఊరేగింపు





**నిజాంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో శుక్రవారం కొండాపూర్ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా బైండ్ల రాజుల నృత్యాల మధ్య ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం గ్రామస్తుల సహకారంతో బోనాల కొండాపూర్ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడతామన్నారు.ఆ లక్ష్మీనరసింహస్వామి కృపతో గ్రామ ప్రజలందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల సరిత మధుసూదన్ రెడ్డి,ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, గ్రామస్తులు సత్యనారాయణరెడ్డి ముత్యాలప్రవీణ్ రెడ్డి,పెంటయ్య సిద్ధరాములు సోమన్న మైపాల్,బైండ్ల నందు,కైలాష్ దుబ్బరాజు ఇంద్రసేన, సుధాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడుగు అడుగుకో గుంత..వెళ్ళేది ఎట్లా.?





**రావాల్కోల్ -అక్బజ్పేట రోడ్డు బాగు చేయాలని వాహనదారుల డిమాండ్..**

**మేడ్చల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్కోల్-అక్బజ్పేట వార్డు మధ్యల ఉన్న ఆర్ఎంబి రోడ్డు అడుగు అడుగుకో గుంతతో వాహనదారులు నరకం చూస్తున్నారు.ఈ రోడ్డు గుండా నిత్యం ఎంతో మంది ప్రయాణం చేస్తూ ఉంటారు. చుట్టు పక్కల గ్రామాల వారు సైతం తమ వ్యవసాయ పనుల నిమిత్తం ఈ రోడ్డు గుండానే ప్రయాణం చేస్తూ ఉంటారు.అలాంటి రహదారి మొత్తం ఇప్పుడు గుంతలుగా మరి వాహనాలు వెళ్లలేని స్థితిలో నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.సంబంధితశాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## పట్టబద్ధుడు నాగరాజును ఆశీర్వదిస్తున్న నాలుగో వార్డ్ ఓటర్లు..

**ఆశీర్వదించండి అభివృద్ధి పరుస్తా..**



**ఖమ్మం,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా పట్టబద్రుడు మేడిచర్ల నాగరాజ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఖాన్ ఖాన్ పేటలో ఇంటింటి ప్రచారంలో నాగరాజుకు బ్రహ్మరథంపట్టారు. గెలుపు దశలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఎయిర్ కండిషనర్,కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ మున్సిపాలిటీ అభివృద్ధికై ప్రజాసేవ చేయుటకు ప్రజల మధ్యనే ఉంటూ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్నానని,నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం..



**మేడ్చల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.కోనాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు గుంటి నవీన్ అలియాస్ లడ్డు (35)తన బంధువులు శుక్రవారం చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లాడు.అనంతరం తన బైక్ పై తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కాళ్లకల్ మైకో కంపెనీ వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మా అభివృద్ధి పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి..

**13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి**



**ఖమ్మం,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ గా అభ్యర్థి దార్ల లక్ష్మినరసింహారావు, ప్రచార వాహనంతో భారీ ర్యాలీతో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు ప్రచారం నిర్వహించారు.వీరికి వార్డులో ఓటర్లు బ్రహ్మరథం పట్టి ఆశీర్వదించారు.గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## 2వ వార్డులో హోరెత్తిన ప్రచారం..



**బెల్లంపల్లి,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి 2వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిచ్చకోల వంశీకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రచార ర్యాలీ విజయవంతమైంది. వార్డులోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని వంశీకృష్ణ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఓటర్ల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే వంశీకృష్ణ విజయం ఖాయమని స్థానిక నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని,తన ఎన్నికల గుర్తు అయిన 'బ్యాటు' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.వార్డు అభివృద్ధి కోసం తపించే వ్యక్తిగా,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా వంశీకృష్ణ గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2వ వార్డులో ఏళ్ల తరబడి నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ముఖ్యంగా వార్డులోని అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం అధునాతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు.

# ఉప్పల్ హిల్స్ లో రూ.50 లక్షలతో కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు

## పర్యవేక్షించిన కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** ఉప్పల్ హిల్స్ లో రూ.50లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి.ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం స్లాబ్ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.రాజ్ కుమార్,దుర్గం నవీన్ యాదవ్ గోవింద్ కుమార్,స్వామి,సల్ల ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి,పి.రామచందర్,టి. శ్రీనివాస్



రెడ్డి జి.రమేష్ టి.విజయ్ సింగ్ గోవిందు సుధాకర్ రెడ్డి,కె.రాములు అక్కురవి మధు అమృత రాజు మహేష్ గౌడ్ శేఖర్ గౌడ్,పి.మహేందర్, సంజయ్ బి.అనిత,సత్యనారాయణచారి,గౌరిగే



సత్తయ్య మేడిశెట్టి క్లైమెట్ ఎస్.రామస్వామి గోవింద్ కొమరయ్య,గోవింద్ నరసయ్య,పర్వతాలు యాదవ్, ఎన్.గిరి,గౌర్రె సత్తయ్య కె.బీరయ్య జి.బీరయ్య, చందు,తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన సామర్థ్య పరీక్షలలో మేటిగా ఆదిత్య విద్యార్థులు

**భావి భారతదేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా నేటి విద్యార్థులను అందించడమే లక్ష్యం..**

**కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారుతున్న భారత దేశానికి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భావి భారత శాస్త్రవేత్తలను అందించాలనేదే తమ లక్ష్యమని కాటేదాన్ వెంకటేశ్వరకాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయప్రకాష్ అన్నారు.అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామనడానికి తాజాగా విడుదలైన కాట్ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తు చేశాను.శుక్రవారం ఆపాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జ్ఞాన సామర్థ్య పరీక్ష'ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిలో జ్ఞాన సామర్థ్య ఉంటుందని,అది ఏరంగంపై వారికి ఉందో




వెలికితీస్తేనే ఆ రంగంలో వారురాణిస్తారని చెప్పారు. అందుకోసం కావలసిన పోటీ తత్వంతో కూడిన జ్ఞాన సామర్థ్య పరీక్షలకు తమ విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు.కాట్ నిర్వహించిన పరీక్షలలో ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి పి.వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించిన హాంకాగ్ స్పేస్ మూజియం ట్రిప్ కు ఎంపిక కావడం సంతోషంగా ఉదన్నారు. అలాగే విద్యార్థులు ఇ.మనోజ్ కుమార్, ఎం.పుష్ప ఎస్.లస్యా జాతీయ స్థాయిలో 98వ స్థానంలో ప్రవీణ్ కుమార్ బాలరామ్130వ ర్యాంక్ సాధించి కాట్ అకాడమీ బెంగుళూరులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్ కు ఎంపికయ్యారన్నారు. వి.ప్రవీణ్ 17వ,కే.శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్ లతో (కొలకత్తా),కే.ఐశ్వర్య 211వ,ర్యాంక్ రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్ లోని ట్రిప్ కు ఎంపికైనట్లు సంకూరి జయ ప్రకాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనితా రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీస్టార్చ్ కంపెనీ పెద్ద చెరువు పక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలి

**ప్రజా ఉపయోగం కోసం వినియోగించాలని అధికారులకు బిజెపి విజ్ఞప్తి..**

**ఉప్పల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన**





**ఉప్పల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ పరిధిలో లక్ష్మీ స్టార్చ్ కంపెనీ సమీపంలో ఉన్న పెద్ద చెరువు పక్కన సుమారు రెండున్నర ఎకరాల ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ప్రస్తుతం ఈ స్థలం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కాలంలో మాజీ మంత్రి టి.దేవేందర్ గౌడ్ ఈ చెరువును ప్రజలకు ఉపయోగపడే విధంగా సుందరీకరణ చేశారు. అనంతరం మిగిలిన స్థలంలో కొంతమంది ఆక్రమణదారులు అక్రమంగా గుడిసెలు నిర్మించేందుకు ప్రయత్నించిన సందర్భంలో మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉద్యమం చేపట్టి ప్రభుత్వ స్థలాన్ని రక్షించిన విషయం గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ స్థలం ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లకుండా యువత ప్రక్కదారి పడకుండా నిరోధించడానికి అలాగే సీనియర్ సిటిజన్లకు విశ్రాంతి ప్రజలకు వినోదం,క్రీడల అభివృద్ధి కోసం ఈస్థలాన్ని పార్క్,క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ల విజ్ఞప్తి చేశారు.ఈ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ రెవెన్యూ హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాల సమన్వయంతో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రజా వినియోగానికి మార్చి అధిక జనసాంద్రత కలిగిన చిల్కానగర్ ప్రాంతానికి ఉద్యానవనం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.అధికారులు తగిన చర్యలు చేపట్టకపోతే భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు,గ్రామ పెద్దలతో పాటు ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ శ్రీదేవసాని బాలచందర్,బీజేపీ సీనియర్ నాయకులు తిరుపతి సత్యనారాయణ, అడ్వకేట్ ఆలే నరేందర్ శామీర్పేట చంద్రయ్య, విద్యాసాగర్, ఓర్సు శేఖర్ భవానంద్,ముత్యాల కృష్ణారెడ్డి సదాశివరెడ్డి రమేష్ కార్తీక్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## కనులు పండుగగా భగలాముఖి అమ్మవారి తృతీయ వార్షికోత్సవం...




**శివంపేట,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శ్రీభగలాముఖి శక్తిపీఠంలో బగలాముఖి అమ్మవారి తృతీయ వార్షికోత్సవ వేడుకలు కనుల పండగ జరిగాయి.అమ్మవారికి శాస్త్రుల లక్ష్మీ- వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో భాగముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు.అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో హారిద్ర అర్చన నిర్వహించడమే కాకుండా మహామంత్ర హవనము అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది.అమ్మవారి వార్షికోత్సవ వేడుకలకు పుష్పగిరి జగద్గురువులు మహాసంస్థానం పీఠాధిపరులు శ్రీశ్రీశ్రీ అభినవోధండ విద్యశంకర భారతి మహాస్వామి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుపుకుంటా అన్ని ఏర్పాట్లు దేవాలయ కమిటీ ఏర్పాటు చేశారు.వచ్చిన భక్తులకు ఆలయ ట్రస్ట్ తరఫున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అనేక గ్రామాల నుంచి నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## మహాత్మాగాంధీ పేరుమార్పుతో ఉపాధిహామీని ఎత్తివేసేకుట్ర జరుగుతోంది కాంగ్రెస్ పార్టీ సహించదు..



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి 06 (సూర్యరేఖ)** ఉపాధిహామీ పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హాత్మాగాంధీ పేరుమార్పుతో ఉపాధిహామీని ఎత్తివేసేకుట్ర జరుగుతోందని,ఇది ముమ్మాటికీ కుట్రలోభాగమని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లంగర్ హౌజ్ డివిజన్ యువజన నాయకుడు బోగి సాయికిరణ్ అన్నారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బోగి సాయికిరణ్ మాట్లాడుతూ...కూలీలకు కుల,మత భేదంలేకుండా పేదలకు నేరుగా అందుతున్న హాత్మాగాంధీ పేరుమార్పుతో ఉపాధిహామీ పథకానికి మట్టికొట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని అన్నారు.ఇటీవల మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకానికి వీరాంజి పేరుపెట్టడం ఏం అవసరమన్నారమని ప్రశ్నించారు.గాంధీజీ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తి అన్నారు.2006లో ఈ పథకం ప్రారంభమైందన్నారు.ఈ పథకానికి తిలోదకాలు వదిలేందుకు రాముడి పేరు వాడుతున్నారన్నారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళ చేస్తుందని గుర్తు చేశారు.ఇకనైనా పథకం పేరు మార్పును ఉపసంహరించు కోవాలని బోగి సాయికిరణ్ కేంద్రానికి సూచించారు.

## మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబు అవుతున్న మరకత పంచముఖ పంచ లింగేశ్వర స్వామి దేవాలయం..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కార్వాన్ ప్రధాన రహదారి ప్రక్కన(కూల్సుంపుర ప్రభుత్వ పాఠశాల ఎదురు లైన్)గల శ్రీశ్రీశ్రీ మరకత పంచముఖ పంచ లింగేశ్వర స్వామి వారి దేవాలయం శారదధామంలో మహాశివరాత్రి రోజున ఈ నెల15వ తేదీ ఆదివారం శ్రీశ్రీశ్రీ మరకత పంచముఖ పంచ లింగేశ్వర స్వామి వారికి విశేష అభిషేకాలు,పూజలు మరియు జాగరణ (భజన) తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పంకజ్ పంతులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలయంలో మహాశివరాత్రి కార్యక్రమాలు ఆదివారం ఉదయం 6.00 గంటల నుండి సోమవారం వరకు జరుగునని మహాశివరాత్రి పర్వదినం రోజన భక్త మహాశయులు కుటుంబ సభ్యులతో బంధు,మిత్రులతో వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.ఇతర వివరాలకు ఈ క్రింది నంబర్లను 7673956235, 9491971155 సంప్రదించ వలసిందిగా పంకజ్ పంతులు కోరారు.

# సికింద్రాబాద్ రైల్వే డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స ప్రాథమిక జీవన పద్ధతిపై అవగాహన కార్యక్రమం






**దక్షిణ మధ్య రైల్వే జీఎం కార్యాలయ సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్స్ట్రక్టర్ సుధీర్ బాబు**

**హైదరాబాద్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**సికింద్రాబాద్ లాలాగూడలోని రైల్వే డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స ప్రాథమిక జీవన పద్ధతి పై ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని దక్షిణ మధ్య రైల్వే,జీఎం కార్యాలయం సీనియర్ సివిల్ డిఫెన్స్ ఇన్స్ట్రక్టర్ సుధీర్ బాబు తన బృందంతో కలిసి నిర్వహించడం జరిగింది. గుండెపోటు పక్షవాతం గుండె ఆగిపోవడం వంటి కీలకమైన అంశాలను వివరిస్తూ ఆయన అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రాథమిక ప్రథమ చికిత్స పద్ధతులను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి రైల్వే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుశీల్ తుకారాం అంబాడ్కర్,అకడమిక్ కోఆర్డినేటర్ గోవింద్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ సమంతకమణి హాజరయ్యారు.కామర్స్ మరియు మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు ఎస్. అబిధా బాను,డాక్టర్ చంద్రకళ,శ్వేత, సునీత,ఐశ్వర్య హాజరయ్యారు. ఆంగ్ల విభాగం అధ్యాపకులు జంషీద్ చౌదరి కుమారి రేష్మ,లు పాల్గొన్నారు. భాషా విభాగం అధ్యాపకులు కుమారి ధనలక్ష్మి,డాక్టర్ సంధ్య దాస్, సాయినాథ్,సైన్స్ విభాగం అధ్యాపకులు శ్రీదేవి, కుమారి దీక్ష దేవాశిష్ మరియు కుమారి సబా, కంప్యూటర్ విభాగం అధ్యాపకులు మౌనిక, సుచరిత,లు హాజరయ్యారు. బోధన, బోధనేతర సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు సమాచారంతో కూడిన ఈ ప్రదర్శనను ప్రశంసించారు మరియు వనరుల వ్యక్తులతో ఉత్సాహంగా సంభాషించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు బిజినెస్ మేనేజ్మెంట్ కామర్స్ అధ్యాపకురాలు ఎస్.అబిధా బానును ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని జంషీద్ చౌదరి సమన్వయం చేయగా,కుమారి రేష్మ వందన సమర్పణ చేశారు.

# అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల ప్రారంభం









**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులకు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు.శుక్రవారం నూతన తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె టెంపుల్ టన్ మరియు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ. కార్పొరేట్ సంస్థలు మానవీయ కోణంలో స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహకారం చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బాగుపడతాయని అన్నారు.ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్,రౌండ్ టేబుల్ ఇండియా సంస్థల వారిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో మీరు మరింత భాగస్వాములు కావాలని కోరారు.తర్వాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ హెడ్ కేదార్ కస్తూరి మాట్లాడుతూ. తాము చేసే సహాయానికి విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఫలితాలు ఉంటాయని అన్నారు. అనంతరం ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ మరో హెడ్ నాగలక్ష్మి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ. తాము చేస్తున్న సహాయానికి మీరు సాధించే ఫలితాలను బట్టి భవిష్యత్తులో మేము మీకు అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. పిల్లల సాంస్కృత కార్యక్రమాలు పలువురని ఆకట్టుకున్నాయి.తర్వాత ముఖ్యఅతిథులుగా వచ్చిన వారికి పాఠశాల తరఫున సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు గౌరవ్ గార్గ్ ఫణీంద్ర,నిర్మల్ ఉప్పుగండ్ల,ఐశిక్ బట్టాచార్య చైతన్య చిన్నం అభిషేక్ తేగిరే వాళతో పాటు పాఠశాల చైర్మన్ వాణి,రాజేంద్రనగర్ మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్,పాఠశాల ఉపాధ్యాయులు రజియా బేగం సాయిప్రసాద్ సుజాత రోజారాణి జ్యోతి హేమలత రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హటావో దేశ్ కు బచావో

**నాలుగు లేబర్ కోడ్ లతో కార్మికుల బ్రతుకులు బుగ్గిపాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు ఉద్యమించాలి..**
**ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు..**
**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు..**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**నరేంద్రమోడీ ప్రభుత్వం అనసరిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలు దేశ కార్మిక వర్గంతో పాటు ప్రజలకు కూడా తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని మోడీ హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో పోరాడకపోతే దేశ కార్మిక వర్గానికి ప్రజలకు మనుగడ ఉండదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు.నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి12న దేశ వ్యాప్త జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని హైదర్ గూడ ఏరియాలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు పాల్గొని గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందని ఆయన తెలిపారు.వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని ఏఐటియుసి,సిఐటియు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారు.దేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ రంగంలో పేరుకుపోయిన సమస్యల పైన రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఫిబ్రవరి12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్,అత్తాపూర్ సర్కిల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ చంద్రయ్య వినయ్ శంకరయ్య హరి,కృష్ణ,సురేష్,అశోక్, పారిశుద్ధ్య కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి..

**రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ అన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపాలిటీలోని యాంకపల్లి గ్రామంలో 9వ వార్డ్ బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రభాకర్ యాదవ్ కు మద్దతుగా జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిత్యం ప్రజలకు ప్రభాకర్ యాదవ్ అందుబాటులో ఉంటారని గుర్తు చేశారు.అలాంటి నాయకునికి అండగా నిలిచి బిజెపిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోల్కర్ రెడ్డి,వనిత రెడ్డి,బండారి బాలకృష్ణ, జనరల్ సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,మల్లేష్ చారి,శ్రీనివాస్ రెడ్డి,అంబికా పద్మావతి, శివ,సుధాకర్ రెడ్డి,శివ,భాష,నాయకులు పాల్గొన్నారు.

## రాయికల్ మునిసిపల్ 8 వార్డులో మ్యాకెలా జనర్దన్ జనసేన పార్టీ అభ్యర్థి విస్తృత ప్రచారం



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున వార్డు కౌన్సిలర్ గా జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుతో పోటీ చేస్తున్నానని ప్రముఖ వ్యాపారవేత్త మ్యాకల జనార్ధన్ అన్నారు.8 వ వార్డు గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు రాయికల్ ఇంచార్జ్ బత్తినీ బాబూ గౌడ్ రాయికల్ నాయకులు పాల్గొని జనసేన పార్టీ ఇంటింటి ప్రచారం చేయడం జరిగిందని,మంచి స్పందన ఉందని వారు అన్నారు.జనసేన అభ్యర్థి మ్యాకేల జనార్ధన్ మాట్లాడుతూ..తాను గెలిచి ఎనిమిదో వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న నేను చేసి పెడతానని ఆయన అన్నారు.

## జగిత్యాల మునిసిపల్ 38, 47 వార్డులలో జనసేన పార్టీ విస్తృత ప్రచారం



**జగిత్యాల,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున వార్డు కౌన్సిలర్ లు గా జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుతో పోటీ చేస్తున్న 38 వ వార్డు బొమ్మిడి పావని,47 వ వార్డు మాధ ప్రత్యుషల గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు చల్లా శివారెడ్డి,జగిత్యాల ఇంచార్జి ఆడ్ హక్ కమిటీ సభ్యులు బెక్కశీ జనార్దన్,బొల్లి రాము,గల్ట్ ల స్త్రీకర్ తోకల శ్రీధర్,జైపాల్ రెడ్డి,బెక్కశీ ప్రవీణ్,చింత సుదీర్లు పాల్గొని జనసేన పార్టీ ఇంటింటి ప్రచారం చేశారు.

## ఆలుర్,రాజానగర్ లో మహిళా సమాఖ్య భవనాలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భూమి పూజ



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్య రేఖ):**అధికార కాంగ్రెస్ పార్టీ అండతోనే అన్ని సాధ్యమవుతాయాని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు రాజనగరము గ్రామాల్లో మహిళ సమైక్య భవనాల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు కాగా భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మహిళలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాల కల్పనతో స్వయం ఉపాధికి దోహదం కలుగుతుందని అయాన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నవనీత రామకృష్ణ






**మేడ్చల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తరపున 24వ వార్డు ఎల్లంపేట నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోరుపత్తి నవనీత రామకృష్ణ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు.వీరికి మద్దతుగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు అభ్యర్థితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...24వ వార్డులో ఇంటింటి ప్రచారంలో మంచి ప్రజాధారణ లభిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి కృషితో ఎల్లంపేట వార్డులో నాణ్యమైన సిసి రోడ్లు,డ్రైనేజీ, వివిధ కుల సంఘాల భవనాలు నిర్మించడం జరిగింది అన్నారు.ఎంతోమంది నిరుపేదలకు ఆర్థికంగా సహాయం చేయడం జరిగిందన్నారు.అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కోరుపత్తి నవనీత రామకృష్ణను 24వ వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తుడుం గణేష్,నడి కొప్పు ఉమా నాగరాజు దగ్గు పవన్, మహిళలు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రలోబాల పర్వం పురపాలక సంఘం ఎన్నికలలో యువకులకు మాంసం,మద్యంతో దావత్

**ఓటు పక్కదారి పట్టకుండా ముందస్తు చర్యలు..**

**కాలనీలో నేతల హామీల వర్షం డబ్బు,మద్యంతో ఓటర్లకు ఎర**

**మేడ్చల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** పురపాలక సంఘం ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. పురపాలక సంఘం ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఆశావహులు ప్రచారాలు ప్రారంభించారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు,పార్టీ ఆశావహులు వార్డులలో ఉన్న యువకులకు దావత్లు ఇస్తున్నారు.ముందు మందు పార్టీలు,తర్వాత ఓటుకు నగదు ఇస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నారు. పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు యువకులకు మాంసం, మద్యంతో గాలం వేస్తు యువతను మచ్చిక చేసుకుంటున్నారు. కొంతమంది నాయకులు వైన్స్ దుకాణాల యాజమానులతో మాట్లాడి తమ వార్డు ఓటర్లు అభ్యర్థుల పేర్లు చెప్తే వారికి మద్యం ఇవ్వాలని ఒప్పందాలు చేసుకుంటున్నారు.



**పెద్దలకు హామీల వర్షం..**

పురపాలక ఎన్నికలలో ఆయా వార్డులలోని ఓటర్లు చెప్పే ప్రతి పని చేస్తామని పోటీ చేసే అభ్యర్థులు కాలనీ పెద్దలకు హామీలు ఇస్తున్నారు. తాము గెలిచిన పెత్తనం అంత మీదనేనని మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని జోరుగా మంతనాలు సాగిస్తున్నారు.పురకపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులు హామీలు ఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు బీజీగా ఉన్నారు.ఎన్నికల బరిలో దిగిన వ్యక్తులు ఓటుకు నోటు ఇవ్వనున్నట్లు సమాచారం.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో పోటీ చేస్తున్న జనసేన పార్టీ

**జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాంటల్లూరి**



**జగిత్యాల,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా 336 సీట్లలో పోటి చేస్తున్నామని జనసేన పార్టీ కార్యదర్శి రామ్ తల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336 వార్డుల్లో జనసేన పార్టీ పోటి చేస్తుంది పార్టీ అభ్యర్థుల బీఫార్ములు దాఖలు చేయగా రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు.ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపైపోటీ చేయనున్నారు మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్రంలోని జనసైనికులు వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి అని రామ్ తల్లూరి తెలిపారు రాష్ట్రంలోని వివిధ జిల్లాల వారీగా నిజామాబాద్ -48 మంది అభ్యర్థులు కొత్తగూడెం-22,రంగారెడ్డి -21,ఖమ్మం -17,వరంగల్ -20,నల్గొండ-46,మహబూబ్నగర్- ఐదు,మెదక్ -18,ఉమ్మడి కరీంనగర్- 56,అదిలాబాద్ -39 అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజాపాలనను అస్తవ్యస్తంగా మారుస్తున్న అధికారులు

## సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి మండిపాటు




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ మండల సిపిఐ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఎర్రబొడ శాఖకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ కార్యదర్శి,రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పుస్తకాలు నర్సింగ్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ జీఓ విడుదల చేశారన్నారు.రాజేంద్రనగర్ ఉన్న జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లో ఉండాలని జీవో విడుదల అయిన బేఖతర్ చేస్తూ కార్యాలయాన్ని కిస్మత్ పూర్లో విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కావున తక్షణమే యధావిధిగా రాజేంద్రనగర్ లోని కార్యాలయంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని,గతంలో రాజేంద్రనగర్ ఉన్న కార్యాలయాన్ని కిస్మత్ పూర్ కు మార్చడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని,ఈ కార్యాలయం యధావిధిగా రాజేంద్రనగర్ లోనే కొనసాగించే విధంగా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం,రామచందర్,కే వాణి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోతారం గ్రామంలో నూతన డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన..



**మనోరబాద్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మనోరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ శ్రీపుట్ట వినోద-మహేందర్ చేతులమీదుగా ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల నూతన డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ అభివృద్ధి దిశగా ఈ డ్రైనేజ్ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన ముందడుగు అని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట వినోద- మహేందర్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధి ఎల్లవేళలా కృషి చేస్తానని,గ్రామ పరిశుభ్రత ముఖ్య ఎజెండాగా తీసుకొని గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మన్నే సురేష్ చెలిమల పవన్ గౌడ్,బడికోల్ నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు వడ్ల రాములు బడికోల్ మల్లారెడ్డి, ఈమ్మడి వెంకటేష్,కుక్కల రాజులు,సాంకి యాదగిరి ఏఈ మధుసూదన్ రెడ్డిగ్రామకార్యదర్శి రజిత,గ్రామ ప్రజలు మన్నే నాగరాజ్, పులి పవన్ యాదవ్,రసముల్ల శ్రీకాంత్,తలారీ శ్రీకాంత్,సాంకి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేను నాయకుడిని కాదు సేవకుడిని 12వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ ఈసుఫ్



**కల్లూరు,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థి షేక్ ఈసుఫ్ ఎన్నికల గుర్తు ఎయిర్ కండిషనర్,నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేస్తూ మహోన్నతమైన వ్యక్తి గత ఎన్నికలలో అతి స్వల్ప ఓట్లతో పరాజయం పొందిన ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తూ ఉండే వ్యక్తి కరోనా సమయములో కూడా పేదలకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి కీ ఈసారి ఆశీర్వదించండి. 12వ వార్డ్ కౌన్సిలర్ గా నా ఎన్నికల గుర్తు ఎయిర్ కండిషన్ పై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించగలరని పుల్లయ్య రోడ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. ఓటర్లు ప్రజల మధ్య ఉండే నీకు మా ఓటు వేసి గెలిపిస్తామని ఆశీర్వదించారు.

## అల్లీపూర్ పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి ప్రేరణ కార్యక్రమం



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ తరపున విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోటివేటర్ కొలగాని నరేష్ విద్యార్థులకు భవిష్యత్ అవసరాల దృశ్య విద్యార్థి దశలో అనుసరించ వలసిన వ్యూహాలు,తీసుకోవలసిన జాగ్రత్తలు,ఆత్మవిశ్వాసం కెరియర్ మార్గదర్శకత్వం,మానవ విలువలు,జ్ఞాపకశక్తి పెంపు పై సూచనలు సలహాలు విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయులు రాజేందర్ వసంతరావు లక్ష్మి రాజశేఖర్ రతిలాల్ శంకరయ్య జీవన్ రెడ్డి రాజన్న రజిత మహేష్ మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## రాయికల్ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా 12 జ్యోతిర్లింగాలు దర్శనం



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్య రేఖ):** మహాశివ రాత్రి పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రమైన శివాలయంలో అయ్యప్ప గుడి దగ్గరఎక్కడ లేని విధంగా ఎక్కడి చూడని విధంగా ఒకే చోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం దేశంలోని 12 జ్యోతిర్లింగాల దర్శనం,స్పర్శ దర్శనం జలాభిషేకం మహా శివుని దర్శనం ఒకే చోట చేసుకోవడం ఎన్నో జన్మల పుణ్యం ఉంటే కానీ కలగదు. అలాంటి దర్శనం మీకు ఇప్పుడు మన శివాలయంలో కలుగుతుందని డాక్టర్ సంతోష్ అన్నారు.ఈ మహాశివరాత్రికి ఈ జ్యోతిర్లింగాల దర్శనం చేసుకుని మనజన్మ ధన్యం చేసుకుందాం రండి వచ్చి ఆ మహా శివుని కృపకు పాత్రులవుదామన్నారు.

## భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

- పాల్గొన్న జగిత్యాల సులోచన హాస్పిటల్ డాక్టర్ ఆకు తోట శ్రీనివాస్



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్య రేఖ):**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జగిత్యాల పట్టణం సులోచన హాస్పిటల్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు 105 మందికి రక్తహీనతకు సంబంధించిన రక్త పరీక్షలు చేసిన ఈ కార్యక్రమములో సర్పంచ్ భావన మహేందర్ గౌడు వారి సిబ్బంది మిట్టపల్లి,గణేష్, చెవులమద్ది గౌరీ,పడకంటి ప్రకాష్,నల్ల గణేష్ పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమములో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ సహబజ్ హుస్సేన్,సంజయ్ కుమార్ ఖమరుద్దీన్ వేణుగోపాల్ సురేష్,పుష్పలత భవాని శైలజ వంశీధర్ రావు ఎస్.సాయబు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే బెల్లంపల్లికి నిధులు సాధిస్తాం..

ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బెల్లంపల్లి మున్సిపాలిటీకి సరైన నిధులు ఇవ్వకుండా గత కౌన్సిలర్లను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.బెల్లంపల్లి,మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ34 వార్డుల్లో అభ్యర్థులను నిలిపిందని,వారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి బెల్లంపల్లిని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఓటర్లను కోరారు.ప్రజలు పూర్తి మద్దతు ఇస్తే ప్రభుత్వం తరఫున బెల్లంపల్లికి అవసరమైన నిధులు తీసుకురావడం తన బాధ్యత అని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో పోటీ చేస్తున్న జనసేన పార్ట..

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాంటల్లూరి



**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా 336సీట్లలో పోటి చేస్తున్నామని జనసేన పార్టీ కార్యదర్శి రామ్ తల్లూరి ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల11వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 336వార్డుల్లో జనసేన పార్టీ పోటి చేస్తుంది.పార్టీ అభ్యర్థుల బీఫార్ములు దాఖలు చేయగా రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఆమోదించారు.ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపైపోటీ చేయనున్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్రంలోని జనసైనికులు వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి అని రామ్ తల్లూరి తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల వారీగా నిజామాబాద్ -48 మంది అభ్యర్థులు,కొత్తగూడెం,22 'రంగారెడ్డి -21, ఖమ్మం -17, వరంగల్ -20,నల్గొండ-46, మహబూబ్నగర్- ఐదు,మెదక్ -18,ఉమ్మడి కరీంనగర్-56,అదిలాబాద్ -39,అభ్యర్థులు పోటీ చేస్తున్నారు అని ఒక ప్రకటనలలో తెలిపారు.

# రామాయంపేటలో ఇంటింటి ప్రచారం చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి









**రాజేంద్రనగర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీని మున్సిపల్ ఎన్నికలలో గెలిపించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మెదక్ రామాయంపేట్ మున్సిపల్ ఎన్నికల భాగంగా రామాయం పేట్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టి రామాయంపేట్ లోని వార్డులలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచారం చేశారు.ఇంటింటికి తిరిగి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంపీ రఘునందన్ రావు సహకారంతో రామాయంపేట్ మున్సిపాలిటీకి అత్యధిక నిధులు కేటాయించేలా చూస్తామన్నారు. జిల్లాలో నాలుగు పురపాలకలపై బీజేపీ జెండా ఎగరేస్తామన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న దేశ ప్రధాని నరేంద్రమోదీని గెలిపిస్తే అభివృద్ధికి సహకారం ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ పేదల సంక్షేమ వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేసి అర్హులైన పేద ప్రజలకు ప్రజలకు లబ్ది పొందే విధంగా ప్రజలకు వివరించాలన్నారు.అమూల్యమైన ఓటును బీజేపీ పార్టీకి వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విఫలం

**రేపో మాపో కార్పొరేటర్ పదవీకాలం పూర్తవుతుంది.. కానీ ఎక్కడ సమస్యలు అక్కడే.!**

**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి.. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్**







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి05(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని,ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున పనిచేస్తామని మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ వివరించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్ దేవ్ పల్లి డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ శుభోదయం కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మైలార్దేవ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు విద్యార్థి విభాగ నాయకులు కార్యకర్తలు,బస్తీ వాసులతో కలిసి పర్యటించారు. శుభోదయం మలి విడత కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకే వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ స్థానిక కాలనీ వాసులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు,రోడ్ల మరమ్మతులు తాగునీటి సరఫరా వీధి దీపాలు పారిశుధ్యం చెత్త తొలగింపు వంటి పలు సమస్యలను కాలనీవాసులు వెంకటేష్ దృష్టికి తీసుకువచ్చారు.కాలనీ వాసులు చెప్పిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న వెంకటేష్ సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎప్పుడూ అందు బాటులో ఉంటామన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు అయిన ఎమ్మెల్యే,కార్పొరేటర్,లకు కనీసం ఇళ్ల మధ్యలో చెత్త,చెదారం,మురికి పేరుకుపోయి దుర్గంధ వాసనతో దోమల కాటుకు చిన్న పిల్లలు,వృద్ధులు,గర్భిణీ స్త్రీలు రోగాల భారీన పడి ఆసుపత్రిపాలైనగాని ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం వీరి చేతగానితనానికి నిదర్శనం అన్నారు.కేవలం ఓటు బ్యాంకు రాజకీయం మాత్రమే ఈ ప్రజాప్రతినిధులకు కావాలి ప్రజా సమస్యలు పట్టవని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేపో మాపో కార్పొరేటర్ పదవీకాలం పూర్తవుతుంది కానీ ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి కానీ ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా,రేవంతూ 6గ్యారెంటీలు,420 హామీలు ఎప్పుడు నెరవేరుస్తావ్ చెప్పు అంటూ ప్రజలు నిలదీసి అడుగుతున్నారని,ప్రజల్లోకి వచ్చి సమాధానం చెప్పే ధైర్యం ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు.సృష్టించడం నిర్మించడం నిలబెట్టడ కాపాడటం అందరూ చేయలేరు,అది కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తోటి సాధ్యమని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అంతా స్కాముల క్యాలెండర్ గా మారిపోయిందని,ప్రజా సమస్యలు గాలికి వదిలేసి రాష్ట్రాన్ని రావణఖండగా మార్చారని రాబోవు రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి కుమార్ రమేష్ ముదిరాజ్,ధర్మ రెడ్డి,రాము యాదవ్ యూత్ అధ్యక్షులు అక్కెం రఘు,మేసి రెడ్డి కొంపల్లి జగదీష్ ఎడ్లకడి సూర్యం వెంకటరమణ శేఖర్,అరుణ రెడ్డి,సరిత మహేష్ కృష్ణ కిట్టు సుగుణమ్మ ప్రవీణ్,సన్నీ జే.సునీల్ పోతరాజు రమేష్ రిషి అశోక్ అనిల్,మధు చారి మహేష్ కాంతు రాజు జయమ్మ బుజ్జమ్మ అరుణమ్మ జగన్ నరేష్ శేఖర్ మధు బి.నరేష్ సాయి వంశీ విశాల్ నవీన్,సురేష్,వేణు గోపాల్ నాగరాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోతారం గ్రామంలో నూతన డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన

**మనోరబాద్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** మనోరాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ శ్రీ పుట్ట వినోద-మహేందర్ చేతులమీదుగా ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల నూతన డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మన్నే సురేష్,చెలిమల పవన్ గౌడ్,బడికోల్ నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు వడ్లరాములు బడికోల్ మల్లారెడ్డి, ఈమ్మడి వెంకటేష్,కుక్కల రాజులు సాంకి యాదగిరి, ఏఈ మధుసూదన్ రెడ్డి గ్రామ కార్యదర్శి రజిత,అలాగే గ్రామ ప్రజలు మన్నే నాగరాజ్,పులి పవన్ యాదవ్,రసముల్ల శ్రీకాంత్, తలారీ శ్రీకాంత్ సాంకి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి దిశగా ఈ డ్రైనేజ్ ప్రాజెక్ట్ ఒక ముఖ్యమైన ముందడుగు అని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి ఎల్లవేళలా కృషి



చేస్తానని,గ్రామ పరిశుభ్రత ముఖ్య ఎజెండాగా తీసుకొని గ్రామాన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# దొరల పాలన,గుంపు పాలన చూశాం ఒక్కసారి బీజేపీని గెలిపించుకుందాం

**సోమరాజ్ సింగ్..**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ గోషామహల్ డివిజన్ అధ్యక్షులు సోమరాజ్ సింగ్ కరీంనగర్ 50డివిజన్ ఇంచార్జిగా నియమితులైనారు.ఈ సందర్బంగా గత3 రోజులుగా కరీంనగర్ డివిజన్50వ డివిజన్ లో ప్రచారంలో భాగంగా గడప గడపకు పరచారం నిర్వహిస్తూ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్బంగా సోమరాజ్ సింగ్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనవనీత్ సింగ్ రాజ్పురోహిత్ రాజస్థాన్ అధికార ప్రతినిధి,అతిధులుగా రామ్గోపాల్ గెహ్లోట్ జీ



పొన్నా వెంకట్ రామ్నాసింగ్,సహ ఆర్డినేటర్ నార్ హరిల్ సింగ్ లతో పాటు అన్ని డివిజన్ అధ్యక్షుడు సమావేశానికి హాజరైనారు.ఈ సందర్బంగా సోమరాజ్ సింగ్ మాట్లాడుతూ. ఇప్పటి వరకు



దొరల పాలనా చూశాం,గుంపు పాలన చూశాం ఒక్కసారి బీజేపీని గెలిపించుకొని బీజేపీ పాలనా చూడాలని వుందని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

# సాక్ స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులకు మంచి ఫలితాలు

**తహసిల్దార్ తులసీరామ్..**

**టేక్మాల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** విద్యార్థులు సాక్షి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తహసిల్దార్ తులసీరామ్ తెలిపారు.శుక్రవారం టేక్మాల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సాక్షి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టేక్మాల్‌లో 112 మంది,ఎలకుర్తిలో 49 మంది,కుసంగిలో 35 మంది,బొడ్మట్‌పల్లిలో 28 మంది,ఎల్లుపేటలో 59మంది,ధనురాలో 27మంది, తంప్లూరులో 18మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు.తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం సాక్షి పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయ మన్నారు. సాక్షి దినపత్రికలో ప్రతిరోజూ వచ్చే



ఎడ్యుకేషన్ పేజీలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ స్టడీ మెటీరియల్ పోటీ పరీక్షలు, ఉన్నత చదువులకు విద్యార్థులకు మార్గదర్శక ంగా నిలుస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుపేద, మధ్యతరగతి



విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఆర్ఐ సాయి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలు గుణపాఠం చెప్పాలి





**రెండేళ్ల పాలనలో రాష్ట్రం ఆగం..**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో స్కీంలు పోయి స్కాంలొచ్చయని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా స్థానిక రాజీవ్ చౌక్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశసభలో మాట్లాడారు.అభివృద్ధి అటకెక్కె,సంక్షేమ పథకాలు పాయె,ఎట్లుండే నా తెలంగాణ ఎట్లాయే అని ఆవేదన వ్యక్తం చేశారు.సిరుల గనిగా ఉన్న సింగరేణిలో కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యంతో డీజిల్ స్కాం,6వేల కోట్ల టెండర్ లు స్కాంతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొందని,కేసీఆర్ పునరుద్ధరించిన డిపెండెంట్ ఉద్యోగాలను సీఎం రేవంత్ రెడ్డి ఊసే లేకుండా చేశారని మండిపడ్డారు.16500 మందికి డిపెండెంట్ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత కేసీఆర్ కు మాత్రమే దక్కిందన్నారు. సింగరేణిని కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుంటే కార్మిక మంత్రిగా ఉన్న చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ఎందుకు నోరు మెదపడటం లేదని ప్రశ్నించారు. గడిచిన రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో రాష్ట్రం ఆగమైందని,ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం,4వేల రూపాయల పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఇచ్చిన హామీలను,చేసిన స్కాంలని ప్రశ్నిస్తే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో నాట్ల నాట్లకు రైతు బంధు ఇస్తే రేవంత్ హయంలో ఓట్లకు రైతు బంధు ఇస్తున్నారని ఎద్దేవాచేశారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలు గుణపాఠం కావాలని, క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కలిసి వచ్చిన సిపిఐ పార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న అన్ని స్థానాల్లో బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు..

**మున్సిపాలిటీలను 200 కోట్లతో అభివృద్ధి చేస్తా..**

**మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్..**

క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగిరితే వచ్చే అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లోనే క్యాతనపల్లి, చెన్నూరు మున్సిపాలిటీల అభివృద్ధికి 200 కోట్ల రూపాయల నిధులను తీసుకొస్తానని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల హడావుడితోనే నియోజకవర్గంలో మంత్రి అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేశారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆర్వోబి పనులు 90శాతం పూర్తి అయ్యాయని గుర్తుచేశారు. కన్నీరు పెడుతున్న క్యాతనపల్లికి పూర్వ వైభవం రావాలంటే బిఆర్ఎస్ సీపీఐ కలిసి



పోటీ చేస్తున్న 22 స్థానాలలో అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ నుండి సింగరేణి కాపాడుకుందాం.**

**ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య..**

కాంగ్రెస్ నుండి సింగరేణి కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందని ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య అన్నారు. ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మంత్రిగా ఉన్న వివేక్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సింగరేణి క్షేత్రంగా ఉన్న క్యాతనపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, సీతారామయ్య, కలవేన శంకర్, బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ పల్లె భూమేష్, నాయకులు రాజరమేష్, రామడుగు లక్ష్మణ్, సుదర్శన్ గౌడ్, మిట్టపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను నమ్మి మరోసారి మోసపోకండి,కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి..



**గున్నాల రంగారెడ్డి**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి06 (సూర్యరేఖ)** రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోయి ప్రజలు గోసపడవద్దని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్వాన్ నియోజక వర్గం సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా గున్నాల రంగారెడ్డి మాట్లాడుతూ. 2023లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు ఓటు వేసి రెండు సంవత్సరాలుగా గోసపడుతున్నారన్నారు.ఇప్పటికే మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని,6 గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని, మహిళలకు 2500 ప్రతినెల ఎందుకు ఇవ్వడంలేదని,విద్యార్థినిలకు స్కూటీలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించాలని ప్రజలు హితవు పలికారు.కేసీఆర్ హయాంలో బిఆర్ఎస్ పాలనలో పదేళ్ల కాలంలో 70లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు అని ప్రజలను మోసగిస్తుందని,మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ మగవారి వద్ద డబుల్ చార్జీలు వసూలు చేస్తు కుటుంభం పై భారంమోపారని నాయకులను నిలదీయాలని గున్నాల రంగారెడ్డి కోరారు.కాంగ్రెస్ వాళ్లు ఓట్లకు వేలాది రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని డబ్బులు తీసుకోవాలని,ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

## భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు..

**జగిత్యాల సులోచన హాస్పిటల్ డాక్టర్ ఆకు తోట శ్రీనివాస్**



**రాయికల్,ఫిబ్రవరి06(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల పట్టణం సులోచన హాస్పిటల్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు105 మందికి రక్తహీనతకు సంబంధించిన రక్త పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన మహేందర్ గౌడ్, సిబ్బంది మిట్టపల్లి,గణేష్ చెవులమద్ది గౌరీ పడకంటి ప్రకాష్,నల్ల గణేష్ పరీక్షలు చేశారు ఈ కార్యక్రమములో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య ఉపాధ్యాయులు సత్యానారాయణ, సహబజ్ హుస్సేన్,సంజయ్ కుమార్ ఖమరుద్దీన్, వేణుగోపాల్ సురేష్,పుష్పలత,భవాని,శైలజ, వంశీధర్ రావు,ఒస్.సాయబు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

**7వ వార్డు భారాస అభ్యర్థి బండారి రవీందర్**



**క్యాతన్ పల్లి,ఫిబ్రవరి06 (సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని క్యాతన్ పల్లి 7వ వార్డు భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి బండారి రవీందర్ తెలిపారు.శుక్రవారం 7వ వార్డులోని జర్నలిస్ట్ కాలని,బాలాజీ టౌన్ షిప్, పద్మావతికాలని,సాయికుటీర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల మనిషిగా బడుగు,బలహీన వర్గాల ప్రజా నాయకుడిగా ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నానని కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించే సమర్థత, నిబద్ధత ఉన్నాయని ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఆప్యాయతలను మరవలేనని,ఎక్కడికి వెళ్లినా తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని వార్డు ప్రజలు తనను ఆదరించాలని కోరారు.వార్డ్ లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.వార్డులో అర్హులైన వృద్ధులు వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.వార్డులో దొంగల బెడద అధికంగా ఉందని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపడతానన్నారు. నిరుపేద ఉన్నత విద్యా వంతులకు,క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు.నిస్వార్ధంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని,చిత్తశుద్ధితో పని చేస్తానని వార్డు ప్రజలు తనను ఆదరించి తన కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భారాస నాయకులు,కార్యకర్తలు,ఆయన మద్దతు దారులు,అభిమానులు,వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం నిర్వహించారు.




## సమ్మర్ 2026పై మెగా ముద్ర

సంక్రాంతి 2026 సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. సంక్రాంతి సీజన్ ముగియడంతో ఇప్పుడు సినీ ప్రేక్షకుల దృష్టంతా సమ్మర్ సీజన్‌పై పడింది. ఈ నేపథ్యంలో పెద్ద సినిమాలన్నీ వరుసగా వేసవి విడుదలలకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితులు గమనిస్తే సమ్మర్ 2026పై మెగా ఫ్యామిలీ డామినేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సినిమాలు మెగా కుటుంబం నుంచి విడుదలకు రెడీ అవ్వడం విశేషం. అందులో మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వంటి టాప్ హీరోల సినిమాలు కూడా ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సమ్మర్ సీజన్‌కు శ్రీకారం చుట్టేది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అనే చెప్పాలి. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరువాత మెగా డాటర్ నిహారిక నిర్మాతగా ఉన్న 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఫాంటసీహారర్ కామెడీ జానర్‌లో రాబోతోంది. తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సమయం మొదలవుతుంది. ఆయన హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మంచి హైప్ ఉంది. భారీ బడ్జెట్, భారీ అంచనాలతో ఈ చిత్రం సమ్మర్ హైలైట్‌గా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మరో ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'. దర్శకుడు వశిష్ట రూపొందిస్తున్న ఈ పాన్ ఇండియా ఫాంటసీ డ్రామా భారీ గ్రాఫిక్స్‌తో జూలైలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. విజువల్ వండర్‌గా నిలిచే అవకాశమున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' కూడా సమ్మర్ బరిలోకి దిగుతోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినోదాత్మక అంశాలతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఇలా ఒకే సమ్మర్ సీజన్‌లో మెగా ఫ్యామిలీ నుంచి వరుసగా ఐదు సినిమాలు విడుదల కావడం టాలీవుడ్‌లో అరుదైన విషయంగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఈ మెగా సినిమాలు ఎలాంటి ఫలితాలు సాధిస్తాయో, ప్రేక్షకులు ఏ చిత్రానికి ఎక్కువ ఆదరణ చూపిస్తారో అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వేసవి నిజంగా "మెగా సమ్మర్"గా నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో?

అల్లు అర్జున్ – రష్మికలది వెండితెరపై హిట్ జోడీ. ఈ ఇద్దరూ విజయవంతమైన 'పుష్ప' సిరీస్ సినిమాలతో అందర్నీ మెప్పించారు. వీళ్లిద్దరూ ఇప్పుడు మరోసారి కలిసి తెర పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ బహుభాషా చిత్రం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో రష్మిక ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడా పాత్ర చిత్రీకరణ కోసం ఆమె సెట్స్‌లోకి అడుగు పెట్టిందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఇందులో రష్మికది ప్రతినాయిక ఛాయలున్న పాత్రగా ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్న కొత్త షెడ్యూల్‌లో ఆమెతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇది సైన్స్ ఫిక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. అల్లు అర్జున్ ఇందులో రెండు భిన్నమైన పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. దీపికా పదుకొణె కథానాయిక. మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు ప్రచారం వినిపిస్తున్నా.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



## చరణ్ కోసం వెనక్కి తగ్గిన 'లెనిన్'

అక్కినేని అఖిల్ తన కెరీర్‌లో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో 'లెనిన్' చిత్రంపై గంపెడు ఆశలు పెట్టుకున్నాడు. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ మాస్ యాక్షన్ డ్రామా కోసం అఖిల్ తన లుక్ నుంచి డైలాగ్ డెలివరీ వరకు చాలా మార్పులు చేసుకున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రావడంతో మే 1, 2026న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించింది. అయితే ఏప్రిల్ 30న రామ్ చరణ్ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'(జూవటటతి)వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో 'లెనిన్' విడుదల తేదీ డైలమాలో పడింది. చరణ్ వంటి స్టార్ హీరో సినిమాకు కేవలం ఒక్కరోజు గ్యాప్‌లో రావడం బాక్సాఫీస్ వద్ద వసూళ్లపై, థియేటర్ల దొరకడంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్మాతలు ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'లెనిన్' మేకర్స్ తమ సినిమాను వాయిదా వేసే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. 'పెద్ది' చిత్రానికి ఉన్న భారీ హైప్ దృష్ట్యా, అఖిల్ సినిమాకు సోలో రిలీజ్ దొరికితేనే అది బాక్సాఫీస్ వద్ద నిలబడగలదని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ భావిస్తున్నాయట. అందుకే వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు టాక్. రామ్ చరణ్, అఖిల్ మధ్య మంచి స్నేహబంధం ఉంది. ఇప్పటికే ఈ క్లాష్‌పై ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'లెనిన్'ను మే మూడవ వారానికి లేదా జూన్ ఆరంభానికి వాయిదా వేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



## తారక్‌లా ఇండస్ట్రీలో ఎవరూ ఉండరు.. జూనియర్ ఎన్టీఆర్‌పై ప్రశంసలు




ప్రముఖ బాలీవుడ్ నటి పూజా బేడీ చాలా తక్కువ సినిమాలే చేసింది. వాటిలో చిట్టెమ్మ మొగుడు (1993), శక్తి (2011) అని రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అయితే చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు తెరపై సందడి చేసింది. చంద్రహాస్ హీరోగా నటించిన బరాబర్ ప్రేమిస్తా మూవీలో పూజా బేడీ కీలక పాత్రలో నటించింది. ఇటీవల ఈ సినిమా ఈవెంట్‌లో ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించింది పూజా బేడీ.

**నెగెటివ్ పాత్ర**

ఆమె మాట్లాడుతూ.. శక్తి సినిమా నేను సోనూసూద్‌కు భార్యగా నటించాను. నాది ప్రతికూల ఛాయలున్న పాత్ర. ఓ సీన్‌లో హీరో నాతో ఫైట్ చేయాల్సి ఉంటుంది. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ఒప్పుకోలేదు. ఆడవారితో ఫైట్ చేయలేనని నిరాకరించారు. అప్పుడు ఆయనపై గౌరవం మరింత పెరిగింది. ఇప్పుడున్న సినీప్రపంచంలో ఇలాంటి విలువలు పాటించేవాళ్లు చాలా అరుదు అని తెలిపింది.

**తారక్ సినిమా**

జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయన చివరగా వార్ 2లో కనిపించాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తారక్.. ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ మూవీ చేస్తున్నాడు. అలాగే దేవర 2 సినిమా కూడా లైన్‌లో ఉంది.



## అదే నా అసలైన విజయం

బాలీవుడ్ యంగ్ బ్యూటీ శనయా కపూర్ కెరీర్ ప్రయాణంపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. తన తొలి చిత్రం 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనప్పటికీ, ఆమె మాత్రం ఆ అనుభవాన్ని ఒక మధుర జ్ఞాపకంగా భావిస్తోంది.రివ్యూలు, ఫలితాలతో సంబంధం లేకుండా, తనను తాను మొదటిసారి వెండితెరపై చూసుకోవడం ఒక నటిగా తన జీవితంలోనే అది అతిపెద్ద విజయం అని.. ఆ క్షణాన్ని తాను పూర్తిగా ఆస్వాదించానని ఆమె స్పష్టం చేసింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శనయా.. "థియేటర్ నిండా ప్రేక్షకులు ఉండాలని, అందరి ప్రేమను పొందాలని ఏ నటికైనా ఉంటుంది. కానీ నా మొదటి సినిమా విషయంలో అది పూర్తిగా జరగకపోయినా నేను కృంగిపోలేదు. వెండితెరపై నన్ను నేను మొదటిసారి చూసుకోవడమే నా అసలైన విజయంగా భావించాను. ఎందుకంటే ఆ సినిమా రిలీజ్ కోసం నేను చాలా కాలం వెయిట్ చేశాను. ఆ సమయంలో వచ్చిన ప్రేక్షకుల ఆదరణే నాకు గొప్ప ప్రేరణనిచ్చింది" అని తెలిపింది. సినిమా ఫలితం తనను మానసికంగా దెబ్బతీయలేదని, తన దృష్టంతా ఎప్పుడూ ముందడుగు వేయడం పైనే ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. ఒక సినిమా ఫలితం తన స్క్రిప్ట్ ఎంపికలను మార్చలేదని.. కేవలం గుడ్డిగా వెళ్లకుండా, తన మనసుకు నచ్చిన కథలనే ఎంచుకుంటానని ఆమె పేర్కొంది. నా తదుపరి చిత్రం 'తూ యా మైన్' పనుల్లో బిజీగా ఉన్నాను. పనిలో నిమగ్నమవ్వడమే అన్ని సమస్యలకు పరిష్కారం" అని శనయా చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తాను చేయబోయే సినిమాల గురించి చెబుతూ.. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కానని ఆమె పేర్కొంది. "నేను రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. కొత్త జోనర్లను అన్వేషించాలనుకుంటున్నాను.

## గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైన 'రాకాస'



'కమిటీ కుర్రోళ్లు' సక్సెస్‌తో జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించుకుని సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా అందరి దృష్టిని ఆకర్షించిన నిహారిక కొణిదెల..ఇప్పుడు మరో మూవీతో రాబోతున్నది. జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో నిర్మిస్తోన్న లేటెస్ట్ మూవీ 'రాకాస'. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో నటుడిగా మెప్పించిన సంగీత్ శోభన్ తొలిసారి సోలో హీరోగా ఇందులో నటిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా గ్లింప్స్, టైటిల్ మోషన్ పోస్టర్‌కు ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. 'రాకాస' చిత్రం వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా.. ఇందులో సంగీత్ చేతిలో కాగడా పట్టుకుని చీకటిలో దేన్నో వెతుకుతున్నాడు. ఇది మరింత క్యూరియాసిటీని పెంచుతోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,